# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 4-06-2025 | పేజీలు : 10




## హరిత వనాల పెంపకంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

6




# మేడారం మహా జాతరకు శాశ్వత పనులు చేపట్టాలి

### అన్నిశాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

- భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి
- సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- పంచాయతీ రాజ్,స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): వచ్చే సంవత్సరం (2026) లో జరగనున్న మేడారం మహా జాతను విజయ వంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ములుగు జిల్లా అధికారులను ఆదేశించారు.వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరపై, భారీవర్షాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరిష్,ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా,డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్,జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని,జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు.

మిగతా 10లో...

### రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్

## పార్టీతోనే సాధ్యం

- గత బిఆర్ ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం
- నిరుపేద నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు
- గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలన లో అభివృద్ధి శూన్యం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి, జూన్ 3, ప్రజా జ్యోతి : రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఆమె ఇండ్ల మంజూరి పట్టాలు పంపిణీ చేసినారు. రాయపర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,నిరుపేద కుటుంబాలైన నిజమైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి భారీ ర్యాలీని తీసి ఘన స్వాగతం పలికారు,

మిగతా 9లో...

### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

## పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్ర మోహన్
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కమిషనర్

6 లో..



## విజయశాంతికి క్యాబినెట్ లో స్థానం కల్పించాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి**

**వరంగల్ సిటీ, జూన్3 (ప్రజాజ్యోతి):**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, లేడీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని వరంగల్ కాంగ్రెస్ పార్టీ సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో హోం శాఖను మహిళా అయిన సబితా ఇంద్రారెడ్డికి కేటాయించారు. అదే తరహాలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో హోం శాఖను విజయశాంతికి ఇవ్వాలని రాజనాల కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి విజయశాంతి కృషి చేస్తుందన్న నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఏఐసిసి పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు.



## ధ్యానంతో మానసిక ప్రశాంత

**శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎం శారద,**



**శాయంపేట జూన్ 3 ప్రజా జ్యోతి :**
ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎం శారద అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ హై స్కూల్ లో శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారి అధ్వర్యంలో మంగళవారం ఉచిత యోగ, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ, ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. మనిషి తన శరీరాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకునేందుకు స్నాన పానాధులు ఎలా అవసరమో మనసుని హృదయాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకునేందుకు ధ్యానం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతాయని తెలిపారు. మొదటిరోజు 50 మంది యోగ, ధ్యాన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అచ్చయ్య, రమేష్, రాంబాబు, సత్యనారాయణ, సుధాకర్, సురేందర్ పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**హసన్ పర్తి, జూన్-03(ప్రజాజ్యోతి):**



హసన్‌పర్తి మండల కేంద్రం లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా హసన్‌పర్తి బస్టాండు లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, సీనియర్ నాయకులు బోడ యుగంధర్, దికొండ బిక్షపతి, వల్లాల గణేష్ గౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, నేదునూరి కుమారస్వామి, గౌరీశెట్టి కృష్ణమూర్తి, తోట కృష్ణమూర్తి, మారం సుధాకర్, కేదాసి రాకేష్, నలిగేటి సాంబయ్య, ఆరేపల్లి శ్రావణ్, పుల్ల నరేష్, వేల్పుల సాయి యాదవ్, అప్పుల కుమారస్వామి, పెద్దమ్మ సమ్మక్క, తలకొక్కుల మల్లయ్య, వేల్పుల తిరుపతి, వేల్పుల రమేష్, నల్ల కిరణ్, కాజీపేట అన్నమాచార్య,దాది నాగరాజు, చెంగెల్లి నరేష్, పోరండ్ల శ్రీకాంత్,గుడికందుల శివ సాయి,జల్లి వరుణ్ సందేశ్ పాల్గొన్నారు.

# సే నో టూ ప్లాస్టిక్

**- పీసీబీ పోస్టరును విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ**

**- ఈ మహత్తర ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలని మంత్రి పిలుపు**




**వరంగల్ సిటీ, జూన్3 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్ గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని, పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక సొసైటీలలో బినామీల పెత్తనం

**- ఆదివాసుల మధ్య చిచ్చు పెడుతున్న దళారీ వ్యవస్థ -ఏఎస్పి ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం జూన్ 03 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ పాల్గొని మాట్లాడుతూ..ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఆదివాసుల ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలలో దళారీ వ్యవస్థ నిబంధనలకు విరుద్ధంగా రాత్రి,పగలు తేడాలేకుండా జె.సి.బి టిప్పర్లు,భారీ యంత్రాలతో డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని మండిపడ్డారు.పీసా చట్టం ప్రకారం గ్రామసభలు నిర్వహించడంలో ప్రభుత్వ అధికారులు ఘోరంగా విఫల మయ్యారని ఆరోపించారు.షెడ్యూల్డ్ ప్రాంత ఇసుక సొసైటీలలో బినామీల రాజ్యం ఎక్కువ అవటంతో ఆదివాసులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని వాపోయారు. ఆదివాసి ఇసుక క్వారీలలో చిచ్చు పెట్టి ఇసుక దళారీ వ్యవస్థ భారీగా దండుకుంటుందని మండిపడ్డారు. షెడ్యూల్డ్ ప్రాంత ఇసుక క్వారీలలో మాన్ పవర్ ను ఉపయోగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,కుర్సం శంకర్,తాటి నాగరాజు,బొగ్గుల ప్రశాంత్,కుర్సం రమేష్, బొగ్గుల సమ్మయ్య, సంజయ్,నవదీప్, సంజయ్, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో యువకుడు బలవన్మరణం

**వెంకటాపురం,జూన్ 03 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.నిన్నటి వరకు కళ్ళ ముందు తిరిగిన యువకుడు తెల్లవారేసరికి విగత జీవిగా కనిపించడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ సంఘటనపై వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మృతుడైన బేగ విజయ్,తండ్రి సమ్మయ్య,వయస్సు (22)కులం బెస్త,వృత్తి ఎలక్ట్రీషియన్ అనే వ్యక్తి గత నాలుగు నెలలుగా ఒక అమ్మాయిని ప్రేమించిన విషయమై దిగులుగా ఉండేవాడని,కుటుంబ సభ్యులు ప్రేమించిన అమ్మాయి వివరములు అడిగినా కూడా చెప్పకుండా బాధపడేవాడని ఈ క్రమంలో సోమవారం రాత్రి ఒక్కడే ఇంటి బయట పడుకున్నాడని,తెల్లవారుజామున 4 గంటల సమయంలో కుటుంబ సభ్యులు నిద్రలేచి చూసేసరికి మృతుడైన బేగ విజయ్ ఇంట్లోని దూలంపై ఉన్న ఇనుప రాడ్డుకి నులితాడుతో ఉరివేసుకొని చనిపోయినాడని మృతుడు గత కొంతకాలంగా తాను ప్రేమించిన అమ్మాయి విషయంలో తనలో తాను మదనపడుతూ జీవితం మీద విరక్తి చెంది క్షణికావేశంలో ఇంట్లో ఉరి పెట్టుకొని చనిపోయినాడని మృతుని తండ్రి అయిన బేగ సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.



# పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**- వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు**



హసన్ పర్తి మండల పరిధిలోని సుమారు 200 లబ్ధిదారులకు నేడు ఎర్రగట్టుగుట్ట %ఖుచీ% ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళు న్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని, గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**లింగాల గణపురం, జూన్, 3 (ప్రజాజ్యోతి):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని మండలం లోని నాగరాం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ను సందర్శించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని స్పష్టంచేశారు. భూరికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండలాల తహసీల్దార్ రవీందర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఎనిమిది లక్షల మేర ఆస్తి నష్టం



**భీమదేవరపల్లి జూన్ 3 ప్రజా జ్యోతి..** షార్ట్ సర్క్యూట్‌తో ఎనిమిది లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. మండలం లోని ముల్కనూర్ గ్రామంలోని అనిల్ సర్వీసింగ్ సెంటర్ లో షార్ట్ సర్క్యూట్‌తో సోమవారం అర్ధరాత్రి చెలరేగిన మంటలతో ఎనిమిది లక్షల మీద ఆస్తి నష్టం వాటిల్లు నట్టు బాధితుడు శ్రీ రామోజ్ అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుచేసి బైక్ కార్ రిపేరింగ్ చేసే విధంగా ఒక సర్వీస్ సెంటర్ ను హనుమకొండ రోడ్డుకు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణంలో ఉన్న కంప్రెసర్ మిషన్, సర్వీసింగ్, త్రీ ప్రెస్ మీటర్, వాకింగ్ క్లీనర్ బ్లోయర్స్ తో పాటు ఇటీవల కొన్న సామాగ్రి వస్తువులన్నీ అగ్నికి ఆహుతి అయిందని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విత్తన కిట్లను అందజేసిన శాస్త్రవేత్త విశ్వతేజ



**లింగాల గణపురం, జూన్, 3 (ప్రజాజ్యోతి):** మండలంలోని సిరిపురం గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏరువాక శాస్త్రవేత్త విశ్వతేజ, వరి, పెసర విత్తనాల కిట్ల ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు యొక్క ప్రధాన ఉద్దేశం మూల విత్తనాన్ని రైతులకు ఇచ్చి వితనోత్పత్తిని చేసి ఆ వచ్చిన విత్తనాన్ని ఆ గ్రామంలోని రైతులకు మరల పంట వేసుకునేందుకు రైతులకు అందజేస్తామని మన మండలానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి రెండు, 10 కేజీల వరి కిట్లు, ఒకటి మూడు కేజీల పెసర విత్తనాలు కిట్లు, అనగా మొత్తం 14 రెవెన్యూ గ్రామాలకు గాను 28 వరి ప్యాకెట్లు మరియు 14 పెసర కిట్లు రైతులకు అందజేస్తామని తెలిపారు కార్యక్రమంలో మండల ఏవో వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన భూభారతి రెవెన్యూ సదస్సు,




**శాయంపేట జూన్ 3 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సు ను మంగళవారం మండలంలో ని పత్తిపాక గ్రామంలో తాసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సదస్సును పరకాల ఆర్డిఓ నారాయణ సందర్శించి దరఖాస్తులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికున్న సమస్యలను దరఖాస్తు రూపంలో తీసుకొని వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు ఉండబడిన భూ సమస్యలను అధికారులకు దరఖాస్తు రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ గ్రామంలో 153 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తుదారునికి రిసిప్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు ఏ సమస్యపై దరఖాస్తు చేసుకున్నారో వాటిని పరిశీలించి దరఖాస్తు పెట్టుకున్న వాళ్లకు మొదట నోటీసులు ఇచ్చి వారి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. భూ సమస్య ఉన్నవారు మరుసటి రోజు కూడా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి, ఆర్ఐలు రమేష్, రమేష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభం

## -తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా -మాజీ సర్పంచ్ గవ్వని విజయ నాగేశ్వరరావు



**రఘునాథపల్లి, జూన్ 3 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో కందుకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన మాజీ సర్పంచ్ గవ్వని విజయ నాగేశ్వరరావు మరియు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండె జోసెఫ్ ఉచిత మెడికల్ క్యాంపును పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు, గద్దల నర్సింగరావు. జిల్లా నాయకులు కొమ్ము రాజు, బొల్లం సంపత్ ఈ క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగానే డాక్టర్ సంప్రదింపులుజరుగుతాయి.ఆతరవాతవారికిసంబంధించినమోకాళ్ళనొప్పులకు,నడుమునొప్పులు,దగ్గు,దమ్ము,జ్వరం,నడుమునొప్పి,ఆయాసం,తలనొప్పి,ఆకలిలేకపోవడం,సర్ది,దురద,బలానికిమందులు,చిన్నపిల్లలకి మరియు రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగినది .ఇంకా ఎవరికైనాఏమైనారక్తపరీక్షలు,ఎక్స్రేలు,స్కానింగ్లుబలానికిమందుల, సిటీ మెదడు మరియు మోకాళ్ళకు, నడుముకి ఎమ్మారై స్కానింగ్ లు,ఆపరేషన్ లు అవసరం ఉన్నవారికి డాక్టర్ పర్యవేక్షణలోఎంపిక చేసి ఆసుపత్రికి రమణి దాక్టర్ల క్యాంప్ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి గ్రామంబిఆర్ఎస్ముఖ్యనాయకులుమాజీ ఎంపీటీసీనానాజీ,మాజీ ఎంపీటీసీ ప్రభుదాస్, పిఏసిఎస్ డైరెక్టర్ పసుల ఏలియా,జిల్లా నాయకులు తిరుమల్ రెడ్డి,ప్యారపు రాములు, కదుదుల విష్ణు, సాంబరాజు రమేష్. శ్రీనివాస్. కదుదుల రాజు మాజీ వార్డ్ మెంబర్లు భాస్కర్. కొంగరి ఎల్లయ్య,చింతకిందినరసింహులు. గొంగళ్ళ ప్రవీణ్,కృపానందం, ప్రవీణ్గ్రామము ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మన మతాన్ని ప్రేమిద్దాం పరమతాన్ని గౌరవిద్దాం

## సి ఐ శ్రీనివాస్ రెడ్డి



**లింగాల గణపురం జూన్ 3 (ప్రజాజ్యోతి):** పీస్కమిటీసమావేశానికిహాజరైనశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూమనమందరం ఇతర మతాలను గౌరవించుకుంటూ పండగలను జరుపుకోవాలని వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో మంగళవారం కాన్ఫరెన్స్ హాల్ లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సోదర భావంతో పండుగల వేళ పరస్పరం సహకరించుకోవాలని అని అన్నారు ఈ సమావేశంలో రఘునాథ్ పల్లి సర్కిల్ ఎస్ఐలు నరేష్ కుమార్ , శ్రవణ్ కుమార్ , చిల్పూర్ నాజర్, మత పెద్దలు దస్తగిరి , ఖాజ్మియా , రిజ్వాన, యాకూబ్ , సమీర్, అహ్మద్, రామ్మూర్తి, కెవిఎల్ ఎన్ రెడ్డి అన్ని మతాల పెద్దలుపాల్గొన్నారు.

# జనం కోసం జనతా ట్రస్ట్( ఆపదలో మీ నేస్తం )

**ఖానాపురం మండలం జూన్ 3 (ప్రజా జ్యోతి):** మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన కుటుంబానికి అండగా నిలిచి,ఆ ఇంటి పై కప్పుకు సరిపడు రేకులు,పర్దాలు ఆర్థిక సహాయం అందించిన జనత ట్రస్ట్ బృంద సభ్యులు,డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డిదొడ్డ రవీందర్ లోకసాని రజనీకాంత్ ఇరుకుల మాధవ్,వజనపల్లి విజయ్ కొంకిసా యశ్వంత్,మాలే రాజేష్ కొంకిసా రాజేష్ శ్రీరామ్ కిరణ్బాదం రంజిత్,దేశగాని సతీష్ ,నక్కి రెడ్డి మహేందర్ ఆధ్వర్యంలో ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామకి చెందిన నిరుపేద కుటుంబం సార సరిత – సాంబయ్య గుడిసె ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అవ్వడంతో ఆ ఇంటినీ మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమతలేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఆ గ్రామ యువకులు డాఐగోగుల రాణాప్రతాప్ రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి వారు వారి జనతా ట్రస్ట్ మిత్ర బృందం తో కలిసి ఆ ఇంటి నిర్మాణానికి సరిపడు రేకులు,పర్దాలు 5000/– రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జనతా ట్రస్ట్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాధారపు అశోక్,గుడిపూడి రాధాకృష్ణ,గోలి అరవింద్,గూడూరు సందీప్,ఈసం లక్ష్మీనారాయణ,అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్,బానోత్ రమేష్,సామల ప్రవీణ్,అన్వేష్,కలీల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు భూభారతి అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి జూన్ 3 ప్రజా జ్యోతి:** ఎల్కతుర్తి కేంద్రంలోని బావు పేట గ్రామంలో స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆరెపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరి సుదర్శన్, అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అంబాల ఆర్య రాజ్ బందెల రమేష్ తాడూరి సదానందం నన్నే బోయిన రమేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ. భూభారతి అవగాహన సదస్సు గత పది సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక చట్టాలను పార్లమెంటులో ప్రధాని మోడీ బిజెపి తీసుకువచ్చి రైతులకు వ్యతిరేకంగా చర్యలకు మద్దతుగా అసెంబ్లీలో కేసీఆర్ మద్దతు తెలిపారు. తెలంగాణ రైతులు ప్రజలు ధరణి తో అనేక రకమైన సమస్యలతో జీవన్మరణ సమస్యలను ఎదుర్కొన్నారు ధరణి తెలంగాణ రాష్ట్ర భారత సమితి బి ఆర్ ఎస్ పాలకుల చుట్టముగా ప్రజల భూములు ప్రభుత్వ భూములు అక్రమంగా తప్పుడు పద్ధతుల్లో పట్టాలు పొందినారు.కాంగ్రెస్ తెలంగాణ సర్కార్ భూభారతి చట్టం కొత్త రెవిన్యూ చట్టం రైతులకు చుట్టముగా ప్రతిగ్రామ గ్రామములో రెవెన్యూ సదస్సులతో రైతులకు ఉన్న భూసమస్యల పరిష్కారముతో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఇచ్చిన ప్రభుత్వ భూముల సంరక్షణతో చెరువులో కుంటలు వాగులు, హైడ్రా చట్టంతో ప్రభుత్వ భూముల కాపాడుకునే ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్స్ రేయింబవళ్లు అధికారులతో సమీక్ష సమావేశాలతో ప్రజల సమస్య పరిష్కారానికి మార్గం భూభారతి చట్టం ద్వారా ప్రజల సమస్య పరిష్కారంలో భాగమే నేడు బావుపేట గ్రామంలో మండల తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ లు సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్ఏలు ఆఫీస్ సబార్డినట్లు మొత్తంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ ప్రజల అర్జీలను ప్రత్యేకంగా పరిశీలనాత్మకంగా పరిష్కార మార్గముగా చేయుచున్నారు అంటే దీనికి కారణం పరిపాలన దక్ష ప్రజా సమస్యల పరిష్కారానికి కంకణా బద్ధులైన హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రావణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో జరుగుతుందని ప్రజలు దీన్ని హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్లలు దాటిన "ఎల్బూర్ రంగంపేట" గ్రామ క్రికెట్ ప్రతిభ



**సంగెం,జూన్03(ప్రజాజ్యోతి):** ఎల్.బీ స్టేడియం వేదికగా ఇటీవల నిర్వహించబడిన %%–10 సౌత్ జోన్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్రం తరపున యల్లా పద్మావతి ఒలింపియా స్కూల్కు చెందిన టీమ్ ప్రతినిధ్యం వహించింది.ఈ టోర్నమెంట్లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన విద్యార్థుల మధ్య నుంచి,అండర్–14 జాతీయ స్థాయి టీమ్కి ఎంపిక చేసిన దశలో మొత్తం సౌత్ జోన్ నుండి కేవలం 6 మంది మాత్రమే ఎంపిక చేయబడ్డారు.ఈ 6 మందిలో మన ఎల్బూర్ రంగంపేట గ్రామంకు చెందిన ఇద్దరు యువ క్రికెటర్లు పెద్దగోని రితేష్ కుమార్ ఇమ్మడి కార్తీక్ ఎంపిక కావడం ఒక గొప్ప గర్వకారణం.ఈ విషయాన్ని సౌత్ జోన్ డైరెక్టర్ మామిడి శ్రీధర్ అధికారికంగా ప్రకటించారు.ఈ ఇద్దరు ప్రతిభావంతులైన యువకులు నేపాల్లో ప్రారంభమయ్యే అంతర్జాతీయ అండర్–14 క్రికెట్ టోర్నమెంట్లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలియజేశారు.

**కుటుంబ నేపథ్యం**



పెద్దగోని రితేష్ కుమార్ గౌడ్:మాజీ సర్పంచ్ పెద్దగోని లక్ష్మీనారాయణ మనవడు పెద్దగోని రజినీ వినోద్ దంపతుల కుమారుడుఇమ్మడి కార్తీక్:ఇమ్మడి సునీత రమేష్ కుమారుడుఈ ఇద్దరూ వరంగల్లోని ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించిన టోర్నమెంట్లో తమ అద్భుతమైన ఆటతీరు,నైపుణ్యం, అంకితభా వంతో సెలెక్షన్ కమిటీని ఆకట్టుకున్నారు. దీంతో నేపాల్ టోర్నీలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు.

**గౌరవాభివందనాలు:**

ఈ గొప్ప విజయానికి తోడ్పడిన వారి తల్లిదండ్రులకు,శిక్షకులకు (కోచ్లకు),సహ ఆటగాళ్లకు వీరి విజయాన్ని ఆదరించిన గ్రామ ప్రజలందరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.గ్రామ యువత ఈ స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం.రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి మన గ్రామానికే కాదు,మన జిల్లాకూ,రాష్ట్రానికీ మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులందరూ ఆకాంక్షిస్తున్నారు.

# బీజేపీ పార్టీ సంగెం మండల కార్యవర్గం ఎన్నిక

**ప్రధానకార్యర్శులుగా:పైండ్ల శ్యామ్ గుండేటి పవన్ సాయి**




సంగెం,జూన్03(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ సంగెం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం రోజున మండల కేంద్రంలో మండల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం)అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం మండల పూర్తి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా పైండ్ల శ్యామ్,గుండేటి పవన్ సాయి,ఉపాధ్యక్షులుగా బండ్లోజ్ నరసింహచారి,లక్క లత,ఇటుకల కరుణాకర్,బొల్లబోయిన కుమారస్వామి,కార్యదర్శులుగా గుగులోతు అనిల్,నంద్యాల సతీష్,దాసరి కుమారస్వామి, న్యాల రమేష్ యాదవ్, కోశాధికారిగా జక్కు అరుణ,మండల కార్యవర్గ సభ్యులుగా రావులపల్లి అశోక్ కుమార్ గుగులోతు వెంకటేష్,కాసాని దూదయ్య,కాసాని కట్టయ్య, బోల్ల బిక్షపతి,భయ్యగాని ఎల్లగౌడ్,గుర్రం సదయ్య, కాసం మల్లయ్య కంటే కుమారస్వామి భయ్యా సారంగం సింగిరెడ్డి కుమారస్వామి కోయ సుబ్బారావు బోనాల రాజు గోనెల సూర్య మండల రాజవీరు జల్లిక ఐలయ్య,పరికి స్వామి బుర్రి సుప్రియ అనుముల రాజు కాగితాల నరసింహ చారి బోనాల కొమురయ్య ఎర్రబాక శ్రీను ఉమారాణి హనుమకొండ స్వామి సింగారపు శ్రీలత గుగులోతు బాబు కుమారస్వామి బెజ్జంకి వీరస్వామి పెండ్లి రమేష్ కాగితాల రమణాచారి ఆవునూరి సదయ్య సుతారి రాంప్రసాద్ నల్లతీగల ఉమాకర్,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన పూర్తి కమిటీకి బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి,మండల అధ్యక్షులు సియం ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.

# ఫీజుల నియంత్రణ ఎక్కడ..?

**- బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్**



టేకుమట్ల జూన్ 3 ప్రజాజ్యోతి న్యూస్‌:
రాష్ట్రంలో కార్పొరేట్ స్కూళ్లు 2025–26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ముసుగులో ఫీజుల మోత మోగిస్తున్నాయని, కొన్ని స్కూళ్లల్లోనైతే అప్పుడే అడ్మిషన్లు అయిపోయినట్లు పూర్తయినట్లు చెబుతున్నారని, తమ పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులు చెప్పించాలనే ఉద్దేశంతో అడ్మిషన్ల కోసం ప్రైవేట్ స్కూళ్లకు వెళ్తున్న తల్లిదండ్రులు అక్కడి ఫీజులు చూసి వాటిని కట్టడం తమ వల్ల కాదని నిరాశతో వెనుదిరిగి వస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని జీఓలు, ఎన్ని నిబంధనలు రూపొందించిన తమ రూల్ తమదే అనేలా కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ప్రవర్తిస్తున్నాయని, కొన్ని స్కూళ్లయితే ఒకేసారి మొత్తం అడ్మిషన్ ఫీజు, పాఠశాల ఫీజు కట్టాలనే నిబంధనలను అమలు చేస్తున్నాయన్నారు. లేదంటే అడ్మిషన్లు ఇవ్వమంటూ విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయని, రాష్ట్రంలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లలో టెస్టులు పెట్టి మేనేజ్మెంట్ నిర్ణయించిన మార్కులు వస్తేనే సీట్లు ఇస్తున్నాయన్నారు. లేదంటే అడ్మిషన్ లేనట్లేనని, టెస్టు రాసేందుకు అడ్మిషన్లు కొన్ని కార్పొరేట్ స్కూళ్లు ఆన్లైన్ లో దరఖాస్తులు తీసుకుంటుండగా, కొన్ని నేరుగా స్కూళ్లలో ఫారాలు ఇస్తున్నాయని, దీనికి ఒక్కో స్కూల్లో రూ.1000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నాయన్నారు. సీటు వచ్చినా? రాకపోయినా? ఈ డబ్బులు తిరిగి ఇవ్వరన్నారు.

**ప్రభుత్వ నియంత్రణ ఎక్కడ**

ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ చేస్తామని ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కనిపిస్తోందన్నారు. నేడు తెలంగాణలో కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లు మండల స్థాయి వరకు విస్తరించి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తుంటే, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు జలగలా పట్టి వారి రక్తాన్ని పీలుస్తున్నారన్నారు.

**తిరుపతిరావు కమిటీ రిపోర్టు ఏమైంది**

ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కోసం 2017లో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసిందని, ఏడాదికి 10శాతం ఫీజులు పెంచుకోవాలని ఆ కమిటీ సిఫార్సులు కూడా చేసిందని, అయితే ఆ కమిటీ నివేదికను ఇప్పటికీ ప్రభుత్వ పరిశీలనలో మాత్రమే ఉందని, కానీ అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు నియంత్రణ కమిటీ వేస్తామని చెప్పిందని, ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం..ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు మొత్తం సీట్లలో 25శాతం పేద పిల్లలకు ఇవ్వాలి. కానీ రాష్ట్రంలోని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ విద్యాహక్కు చట్టాన్ని పట్టించుకోకుండా డొనేషన్, అడ్మిషన్ ఫీజుల పేరుతో నోట్ బుక్ ల పేరుతో యూనిఫాంల పేరుతో కొన్ని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయన్నారు.

**అధికారుల పర్యవేక్షణ లేదు**

రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కనిపించడంలేదని, అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని, నిబంధనలు అతిక్రమిస్తున్నా తమకేమీ పట్టనట్టుగా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఉంటున్నారన్నారు. యూనిఫామ్స్, బుక్స్, నోట్ పుస్తకాలకు ఇష్టం వచ్చినట్లు బిల్లులు వసూలు చేస్తున్నారని, ఇవన్నీ తమ వద్దే కొనాలని హుకుంజారీ చేస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా వరకు కార్పొరేట్ స్కూళ్ల ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్య పుస్తకాలను కాకుండా వారు రూపొందించిన పాఠ్యపుస్తకాల ద్వారా బోధన చేస్తున్నారని, వాటిని తమ పాఠశాలల్లోనే కొనాలని చెప్పి ఫీజులకు, పుస్తకాలకు లింకు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని ఈ విద్యా సంవత్సరం 2025–26 నుంచి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని గుర్రపు నాగరాజ్ గౌడ్ కోరుతున్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



శాయంపేట జూన్ 3 ప్రజా జ్యోతి :
ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రజ్వాల్ హెచ్ఎం ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు. మండలంలోని మైలారం, గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్ర సిబ్బంది అమరేందర్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మెగా క్యాంపు కార్యక్రమంనికి మరియు పెద్దకోడపాక గ్రామంలో క్షేత్ర సిబ్బంది అనీఫా నిర్వాహణలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మెడికవర్ శరత్ ఐ విజన్ సంయుక్తంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు శారీరకంగా మానసికంగా అనేక పని ఒత్తిడి వల్ల అనారోగ్యానికి గురైనటువంటి సందర్భాల్లో ఎన్నో కలుగుతున్నాయి,మీరు ఆరోగ్యాన్ని పరిరక్షించడం కొరకై ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఇలాంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో ఏర్పాటుచేసి ఆరోగ్య పరిరక్షణ కొరకై రైతులు ఆరోగ్య పరిరక్షణ కొరకై పాటుపడుతుందని అన్నారు.కావున ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో 256 మందికి పరీక్షించగా ఇందులో48 మందికి కంటి పరీక్షలు ఉచితంగా చేయునట్లు తెలిపారు. అదేవిధంగా ఈసీజీ 256మంది పరీక్షించుకోవడం జరిగిందని అన్నారు .ఇంతటి సహాయ సహకారాలు అందించిన మెడికవర్ హాస్పిటల్ శరత్ ఐ విజన్ హాస్పిటల్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ టెక్నికల్ కోఆర్డినేటర్ ప్రమోద్ సాదిక్ పాషా నవయుగ పాలకవర్గ సభ్యులు చల్ల నరసింహారెడ్డి గ్రామ కార్యదర్శి రాజేందర్ మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ ఎండి సర్జన్ ,డాక్టర్ షఫీ, జనరల్ సర్జన్ డాక్టర్ జిన్నత్ రెడ్డి ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి , గ్రామ క్షేత్ర కార్యకర్తలు కుక్కల కల్పన పోరండ్ల భానుమతి రవిచంద్ర, పోతు సునీల్ , ప్రశాంత్ తారాల తిరుపతి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం”

**వరంగల్ వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తడాక్టర్ శ్రీజన్,**

**జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ**



గణపురం,ప్రజాజ్యోతి జూన్ 03:
నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తమని” విత్తనాలు ఎంపికలో రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తడాక్టర్ శ్రీజన్, అన్నారు.పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ వ్యవసాయ సీజన్ లో “నాణ్యమైన విత్తనం –రైతన్నకు నేస్తం” అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా మంగళవారం మండలంలో విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి డి. అయిలయ్య, సహకార సంఘ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ సిరిగినేని బాబురావు తిరుపతి రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 03 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి, లింగాల ఘనపూర్ మండలం నాగరాం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, జూన్ 03 నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. ఈ సదస్సులో కలెక్టర్ భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల తహసీల్దార్ లు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత వనాల పెంపకంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ జూన్ 03 (ప్రజా జ్యోతి):**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం హరిత మహోత్సవం 2025 సంవత్సరాలకు సంబంధించిన జిల్లా పరిది మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించడ మైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి.ఎఫ్.ఓ అనుజ్ అగర్వాల్ పాల్గొని జిల్లా అధికారులతో సమీక్షించడమైనది.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025, 2026 సంవత్సరానికి గాను లక్ష్యాలను సాధింపులపై వివిధ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ వారి వారి శాఖల లక్ష్యాల సాధింపుల పై కార్యాచరణ ప్రణాళికను మూడు రోజుల్లోగా తయారుచేసి నివేదికల సమర్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. హరిత వనాల పెంచడం వలన పర్యావరణ సమతుల్యతను కాపాడడం, వానలు వాపస్ వచ్చేలా చేయడం, వాతావరణంలో ప్రాణ వాయువును పెంచడం, కోతులకు పక్షులకు ఆహారాన్ని సమకూర్చేలా హరిత వనాలను పెంచి జీవ కోటికి మనుగడకు మొక్కలు పెంచడం ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతరించి పోతున్న వృక్ష సంపద వలన మానవ మనుగడకే ప్రమాదమని అది గమనించి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఐదు మొక్కలు పెంచినట్లయితే ప్రాణ వాయును మన చుట్టూ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని గుర్తు చేశారు. 2025, 2026 సంవత్సరానికి ప్రభుత్వం ఆమోదించిన వివిధ శాఖల వారీగా వన హోత్సవ మొక్కల పెంపకంకి 31,04,272, 25,51,248 లక్ష్యా%శీ%గా నిర్ణయించడం జరిగిందని, ఇట్టి లక్ష్యాల సాధింపులపై జిల్లా అధికారులు వారి వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మూడు రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నాడుఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి అనూస్ అగర్వాల్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు కొన్ని శాఖలు పూర్తి చేయలేదని, ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయవలసిందిగా సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు.మొక్కలు నాటడమే లక్ష్యం కాకుండా వాటిని జియో టాకింగ్ చేసి మొక్కలు నాటిన ఫోటోలు వీడియోలు మేరి లైఫ్ పోర్టల్ ఆప్ లో అప్లోడ్ చేస్తూ నిరంతరం పర్య వేక్షణలో మొక్కలను పెంచాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జెడి అగ్రికల్చర్ అనురాధ, డి సి ఓ నిరజతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్ర మోహన్**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కమిషనర్**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్జూన్ 03 (ప్రజా జ్యోతి):**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్ర మోహన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ ప్రభాకర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఒకే ప్రాంతంలో ఐదు ప్రమాదాలు జరిగితే ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజు 70 ప్రమాదాలు 20 మరణాలు సంభవిస్తున్నాయని, దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్డు భద్రత అవగాహణ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రతపై పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యా సంస్థల్లో ఎన్సిసి వలె రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ఏర్పాటు చేయాలని, కొత్తగా నిర్మించదున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పని సరిగా ఉండేలా చూడాలని రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు హైదరాబాద్ మాదిరిగాఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ సిస్టం అమలు చేస్తూ ఏ ఎన్ పి ఆర్ కెమెరాల కొత్త సాఫ్ట్వేర్ ద్వారా వాహన నంబర్ ఆధారంగావాహనం యొక్క పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ఏర్పాటుకు వెంటనే భూసేకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. హైదరాబాదు లో ప్రమాదాల నివారణకు నిర్వహించే శిక్షణకు జిల్లా నుండి విద్యా వాలంటీర్లనుపంపాలన్నారు.ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్, టెస్టింగ్ ట్రాకింగ్, వెహికల్ ట్రాకింగ్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాలను ఫిట్నెస్నుప్రభుత్వం నిర్దేశించిన30 పారామీటర్ తో చెక్ చేయాలన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద** మాట్లాడుతూ ప్రతి నెల సమీక్షలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 70 ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అందులో 60 జాతీయ రహదారి,10 ఇతర రోడ్డులుగా గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవగాహన కల్పించుట జిల్లాలో తొమ్మిది కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.డీసీపీ ప్రభాకర్ మాట్లాడుతూ 246 ఏఎన్ పిఆర్ (ఆటోమేటిక్ నేమ్ ప్లేట్ రికగ్నైజేషన్) కెమెరాలను అమర్చి నిత్యం పర్య వేక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, పట్టణంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలను తొలగించడం జరుగుతున్నదని అన్నారు.అంతకు ముందు రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లాల రవాణా శాఖ అధికారులు పురుషోత్తం, శోభన్ బాబు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎన్హెచ్ఎఐ టీం లీడర్ సంపత్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్దారంలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 03:**
భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టరేట్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. ఈరోజు నుండి ఈనెల 20వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఇచ్చిన ప్రతీ దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జంగుపల్లిలో విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**గణపరం ప్రజాజ్యోతి జూన్ 03:** గణపురం మండలంలోని జంగుపల్లి



గ్రామానికి చెందిన వడ్డేలా గట్టయ్య పాడి గేదే మంగళవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది ప్రతిరోజు వెళ్లే విధంగా మేతకు వెళుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే పాడిగేదే మృతి చెందింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు గట్టయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బుద్ధారం రామలింగేశ్వర స్వామి ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 03:**బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు శేషాచార్యులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు అనంతరం ఆలయ అర్చకులు శేషం శేషాచార్యులు శాలువాలు పూలమాలలతో కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.

# అదనపు కలెక్టర్లు అధికారులతో కలెక్టర్ జూమ్ మీటింగ్

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు 3రోజుల్లోగా అందించాలి**

**గత 2 సంవత్సరాలుగా చేపట్టిన జల శక్తి అభియాన్ పనులు సిద్ధం చేసుకోవాలి**



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 03 (ప్రజాజ్యోతి) :**
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, సంబంధిత అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత అంశాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలని, మూడు రోజుల్లో మంజూరు పత్రాలు అందించడం పూర్తి చేయడం జరుగుతుందన్నారు 9వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆన్లైన్ యాప్ లో ముగ్గు పోసే ఫోటోలను అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. జలశక్తి అభియాన్ సౌత్ జోన్ క్రింద ఎంపిక కావడం జరిగిందని 25 లక్షల గ్రాంట్ అవార్డు ద్వారా వచ్చిందన్నారు. కేంద్ర బృందం గ్రామాల్లో పర్యటించి జల శక్తి అభయాన్ పనులు పర్యవేక్షించనున్నందున గత 2 సంవత్సరాలుగా చేపట్టిన పనులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మిస్తామన్నారు. మండల స్థాయి మేస్త్రీలతో సమన్వయం చేసుకుంటూ నిర్మాణాలను ప్రణాళిక ప్రకారం చేపడతామన్నారు. సన్నబియ్యం పై తహసిల్దార్ ప్రతిరోజు డీలర్లతో సమీక్షలు నిర్వహించి షాపుకు సన్న బియ్యం అందించి లబ్ధిదారులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భూభారతి సదస్సులలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తులను పూర్తి చేసి రికార్డులతో పాటు జూన్ 20 లోగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు 14 గ్రామాల్లో భూభారతి సదస్సులు నిర్వహించి 699 సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి, లింగాల గణపురం మండలం నాగారం గ్రామాలలో పర్యటించి సదస్సులలో పాల్గొని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం జరిగిందన్నారు. జాతీయ కుటుంబ లబ్ది పథకం కింద అర్హులైన రైతులను ఒంటరి మహిళలను వారి కుటుంబ సభ్యులను స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా గ్రామ పంచాయతీ ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయము నుండి వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలని జాప్యం చేయరాదన్నారు.

# నాణ్యమైన విత్తనం.లాభసాటి వ్యవసాయనికి సోపానం

**-కే.వి.కే శాస్త్రవేత్త క్రాంతి కుమార్**



**బయ్యారం, జూన్ 3. ప్రజా జ్యోతిః**
పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ( ఖరీఫ్) వానాకాలం నాణ్యమైన విత్తనం -రైతన్నకు నేస్తం'అనే ఒక వినూత్న కార్యక్రమం చేపట్టిందని మండల వ్యవసాయ అధికారి రాంజి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రెవిన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాలను సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేవికే శాస్త్రవేత్త బి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులతో ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసిన తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరకు అందచేయాలని అన్నారు. ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తి పై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు చేశారు. ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రము విత్తన భద్రతలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శ%శీ%గా నిలవాలన్నదే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు ఎగరేసిన జెండాను

# అవనతం చెయ్యని నాయకులు

**బయ్యారం, జూన్ 3. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో ఇల్లందు– మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కనే, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అధికార పార్టీ నాయకులు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను సోమవారం ఎగురవేసి,జెండాను సాయంత్రం అవనతం చెయ్యడం మర్చిపోయారు. మంగళవారం వరకు ఎత్తిన జాతీయ జెండాను రెండు రోజులైన అవనతం చెయ్యకుండా నిర్లక్ష్యం చేశారు. మంగళవారం కూడా నాయకులు అటువైపు చూడకుపోవడం కొసమెరుపు. అటుగా వెళుతున్న జనం,అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల పట్ల, అసహనం వ్యక్తం చేస్తూ చర్చించుకుంటున్నారు. ఆవిర్భావ దినోత్సవం రోజు మండల కాంగ్రెస్ నాయకులు ఎగురవేసిన జెండా ఎందుకు అవనతం చెయ్యలేకపోయారని అంత మాత్రం దానికి జాతీయ జెండాను ఆవిష్కరణ చెయ్యడం ఎందుకని జనాలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా నాయకులు జాతీయ జెండాను గౌరవించి అవనతం చెయ్యాలనీ పలువురు కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన గంగమ్మ తల్లి ఉత్సవాలు



**చెన్నారావుపేట జూన్03( ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలంలోని బోజేర్వు గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి ప్రాణప్రతిష్ట కార్యక్రమం మూడు రోజుల్లో భాగంగా మొదటి రోజు గ్రామ దిగ్బందనం అలంకరణ ,గణపతి పూజ, పంచగ్రవ్య ప్రసాణ, గోపూజ యాగశాల, అఖండ ప్రజ్వలన, బ్రహ్మకలశ స్థాపన, మహా న్జైవేద్యం, మంత్ర పుష్ప నీరాజనం పురోహితుల వేద మంత్రాలతో నిర్వహించడం జరిగింది.

## ఆస్తిలో మిట్టపల్లి అరవింద్‌కి వాటా ఇప్పిస్తాం

**ముదిరాజ్ కులసంఘం మద్దతు**

**అరవింద్ చేస్తున దీక్ష విరమణ**



**గీసుగొండ, జూన్ 03 (ప్రజాజ్యోతి)::**
తండ్రికి చెందిన ఆస్తి వాటా కోసం అరవింద్ చేస్తున్న దీక్ష 9వ రోజుకు చేరింది. ముదిరాజ్ కుల సంఘం పెద్ద మనుషులు అరవింద్ కు మద్దతు తెలపడంతో దీక్ష విరమించాడు. తన తండ్రి మరణించడంతో తండ్రికి చెందిన ఆస్తి ఇవ్వడానికి చిన్నన్న, పెద్ద నాన్న ఆస్తి ఇవ్వడానికి అడ్డుపడుతున్నారు. తన తండ్రి ఆస్తి వాటికోసం గ్రామపంచాయతీ ఎదుట 8 రోజులుగా దీక్ష చేస్తున్నాడు. దీక్షలో కూర్చున్న అరవింద్ కు ముదిరాజ్ కుల సంఘం పెద్దలు అండగా నిలిచి తనకు చెందాల్సిన వాటా ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించాడు. ఈ సందర్భంగా కులసంఘం పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిట్టపల్లి అరవింద్ నానమ్మ ఇంటికి తీసుకెళ్లారు. తాళం వేసి ఉన్న ఇంటిని పగలగొట్టి అందులో ఉండమని,తాముఅండగా ఉంటామని భరోసా కల్పించారు. కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందచేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,ముదిరాజ్ కుల సంఘం పెద్దమనిషి బోయిన శ్రీను, బుసాని రఘు, బోయిన రాములు, దమ్మన్నపేట చెందిన ముదిరాజ్ కుల సంఘం పెద్ద మనుషులు పాండవుల నాగరాజు, రాజేందర్, బాలయ్య, కట్టమల్లు, ఎన్ హెచ్ ఆర్ సి హన్మకొండ జిల్లా అధ్యక్షులు దుబాసి నవీన్ పాల్గొన్నారు.

## మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దోస్తు ప్రవేశాలు

**మరిపెడ,జూన్03 (ప్రజాజ్యోతి)**



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దోస్తు రెండవ విడతఅడ్మిషన్లు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం పరిసర గ్రామాలలో పర్యటించి విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను కలిసి కళాశాలలో గల కోర్సుల వివరాల ను మరియు కళాశాల యొక్క వసతులను వివరించారు కళాశాలలో గల గ్రూపులు బిఎస్సి, ఎంపీసీ,బీజేపీ,బి. కామ్ కంప్యూటర్ అప్లికేషన్,కోర్సులు గలవు.అదే విధంగా టైలరింగ్ నేర్పబడును అని కళాశాల ప్రిన్సిపాల్ టి జీవన్ కుమార్ తెలిపారు.

# విద్యతోనే గిరి పుత్రులు గొప్పగా ఎదుగుతారు

**ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్**





**గూడూరు,జూన్ 03.ప్రజాజ్యోతి**
విద్యాతోనే గిరిపుత్రులు గొప్పగా ఎదుగుతారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఒక్కరూ మారిన చాలు వ్యవస్థాపకులు వాంకుడోత్ గోపినాథ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పాటిమీదిగూడెంలో ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ గ్రామంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులను, యువతి యువకులను, విద్యపై మక్కువ పెరగాలనే ఉద్దేశంతో గూడూరు మండల కేంద్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాల యాలను పిల్లలతో క్షేత్రస్థాయిలో సందర్శించారు. గ్రామంలో 80 గిరిజన ఆదివాసి కుటుంబాలు ఉన్నాయని, ఏజెన్సీ గ్రామమైన అందులో చదువుతున్న పిల్లలు ఆకాశమే హద్దుగా ఎదగాలని ఆలోచనతో గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ విద్య మనిషిని ఏ విధంగా మారుస్తుందో పిల్లలకు ప్రత్యక్షంగా చూపించడం,వారి ప్రవర్తనలో మార్పు చెంది ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం దిశగా ప్రయాణిస్తారని వినూత్న కార్యక్రమాలు చేస్తూ ఉంటారు.గ్రామంలో 1వ, తరగతి విద్యార్థుల నుండి అన్ని తరగతుల విద్యార్థినీ విద్యార్థులను తన సొంత ఖర్చుతో ఆటో,కార్ లో స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి స్టేషన్ జరుగుతున్నటువంటి కార్యక్రమాలను సవివరంగా విద్యార్థులు ఆసక్తిగా పోలీస్ స్టేషన్ వచ్చి స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి తో పాటు సిబ్బంది పిల్లలకు ఒక సమస్య వస్తే పోలీస్ స్టేషన్ లో ఏ విధంగా ఫిర్యాదు చేయాలి,పోలీసులు ఉన్నదే ప్రజల శాంతి భద్రతల కోసమేనని,పోలీస్ ఆయుధాల గురించి, ఫ్రెండ్లీ పోలీస్ ఏ విధంగా ఉంటుందో కూడా విద్యార్థులతో ఫ్రెండ్లీగా ఉంటూ,విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉండి తల్లితండ్రులను, గురువులను, పెద్దలను,గౌరవించి,చెడు అలవాట్లకు పోకూడదని, మహిళా కానిస్టేబుల్ మహిళల కోసం షీ టీమ్స్ ఎలా పనిచేస్తాయని, తద్వారా పిల్లల్లో పరిజ్ఞానం ఏర్పడి,నేను కూడా ఒక పోలీస్ ఆఫీసర్ గా కావాలని ఆకాంక్ష పిల్లల్లో ఏర్పడుతుందని గోపీనాథ్ ఆశాభావం వ్యక్తం చేస్తూ ఇది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని వారు అన్నారు.అనంతరం మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పిల్లలతో సందర్శించి హాస్పిటల్ కి వెళ్లి ఏ విధంగా ఓపి తీసుకోవాలి, వైద్య సేవలు ఏ విధంగా తీసుకోవాలి,ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి,ఆటలు ఆడేటప్పుడు దెబ్బలు తగిలితే ప్రాథమికంగా తీసుకోవాల్సిన చికిత్స గురించి,రోగు లను చూపించుకుంటూ పాఠాలను బోధించడం,ప్రతి విద్యార్థి ఆహారం తీసుకునే ముందు, ఆహారం తీసుకున్న తర్వాత, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆరోగ్య సమస్య అనుకోకుండా ఏదైనా వస్తే 108 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి అంబులెన్స్ ఉపయోగించుకోవాలని,తద్వారా విద్యార్థులు డాక్టర్ తో ముఖాముఖి మాట్లాడటం వలన ఒక్కరిలోనైనా మార్పు చెంది డాక్టర్ గా కావాలని ఆకాంక్ష,ఏర్పడి విద్యని ఆయుధంగా మలుచుకొని బాగా చదవాలని ఆకాంక్షతో ఉంటారని,ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పిల్లల్లో చదువుకోవాలని ఆసక్తి ఉంటుందని,డ్రాప్ అవుట్ విద్యార్థులను తగ్గించవచ్చని, చదువే సర్వరోగ నివారిణి అని,పిల్లలు గ్రహించి విద్యపై మక్కువ పెంచుకుంటారని అన్నారు.వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ... విద్యా సంవత్సరం పున ప్రారంభం అవుతున్న తరుణంలో విద్యార్థులను మానసికంగా పాఠశాలకు రమ్మని సంసిద్ధులు చేయడానికి ఇది ఒక మంచి మార్గమని,గిరి పుత్రులు గొప్పగా ఎదగాలంటే విద్యతోనే నని,ఆకాశమే హద్దుగా ఉండి తల్లితండ్రుల కష్టాలను గుర్తించి వారి కలలను సహకారం చేస్తారని విలువలతో కూడిన విద్య మాత్రమే విద్యార్థులకు నేర్పియాలని,ఇలాంటి కార్యక్రమాల వలన ఏ ఒక్కరిలోనైనా మార్పు వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## పేదింటి కళ సాకరమైంది : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్

**చెన్నారావుపేట జూన్03( ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలం ఇందిరమ్మ ఇల్లు తో పేదింటి కళ సాకారమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.మండలంలోని శంకరం తండా గ్రామంలో భూక్య బాలు కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలం లో ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ వాణి హౌసింగ్ ఏఈ భవ్య పంచాయతీ కార్యదర్శి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మాజీ సర్పంచ్ భద్రు నాయక్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు హనుమ నాయక్ భూక్య సూర్య నాయక్ దరవత్ బుద్దు ప్రశాంత్ బాణోత్ రమేష్ లచ్చ మురహరి శంకర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- గత బిఆర్ ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం - నిరుపేద నిజమైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇండ్లు**

**- గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలన లో అభివృద్ధి శూన్యం - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి, జూన్ 3, ప్రజా జ్యోతి :**
రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఆమె ఇండ్ల మంజూరి పట్టాలు పంపిణీ చేసినారు. రాయపర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,నిరుపేద కుటుంబాలైన నిజమైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి భారీ ర్యాలీని తీసి ఘన స్వాగతం పలికారు,ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం పట్టాలు ఇస్తున్నందున లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ%శీ% పై విశ్వాసం పెరిగిందని పనితిరును ప్రశంశిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మండల కేంద్రంలో ఇండ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు,పదేళ్ల నిరీక్షణ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పేదలకు పంచుతుంటే వారి నుండి అనూహ్య స్పందన వస్తుందని,పేదవారి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, నియోజకవర్గంలో ఇప్పుడు 3500 ఇండ్లు నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని ,రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇండ్లు అందిస్తామ ని తెలిపారు,గతంలో కూడా ఇండ్ల పట్టాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అనీ తెలిపారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిజమైన పేదవారికి ఇల్లు అందుతున్నాయని,అర్హులైన అందరికీ ఇండ్లు అందించబడతాయని అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని,మరికొద్ది రోజులలో తెల్ల రేషన్ కార్డులు,మరియు ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మాజి కార్యదర్శిబిల్లా సుధీర్ రెడ్డి,నంగునూరు అశోక్, కృష్ణారెడ్డి కృష్ణమాచారి,మహేందర్ రెడ్డి, అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ , ఎస్ఐ శ్రావణ్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ చంద్రమోహను లబ్ధిదారులు స్థానిక ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలి

**రాయపర్తి ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు**



**రాయపర్తి, జూన్ 3 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఎంపీడీఓ కిషన్ కు రాయపర్తి ఇందిరమ్మ ఇండ్ల పంపిణి పై వినతి పత్రం అందించిన బీ ఆర్ ఎస్ మండల పార్టీ కమిటీ నాయకులు. రాయపర్తి బి ఆర్ ఎస్ మండల పార్టీ పక్షనా గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని ప్రభుత్వమే నిర్మించి అదికారుల చేత గ్రామ సభలు ఏర్పాటు చేసి నిజమైన లబ్దిదారులను ప్రజల సమక్షంలో లాటరీ ద్వార ఎంపిక చేసిన ఇండ్లను మంజురు చేయడం జరిగింది అన్నారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని ఇందిరమ్మ కమిటీలు ఎర్పాటు చేసి గ్రామ సభలు లేకుండ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ కార్యలయం లోనే కుర్చోని నిజమైన పేదవారిని కాకుండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎంపిక చేయడం జరిగింది. కావున ఇకనైన గ్రామాలలో పార్టీలకి అతీతంగా రీ సర్వేచేసి నిజమైన పేదవారిని లబ్దిదారులను గుర్తించి వారికి న్యాయం చేయవలసిందిగా మనవి చేయుచున్నాము, లేని ఎడల నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగే వరకు ప్రజల పక్షనా పోరాటం చేయడానికి సిద్ద%శీ%గా వున్నాము అని భారత రాష్ట్ర సమితి రాయపర్తి మండలశాఖ ద్వారా స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ కి వినతి పత్రం ఇచ్చిన రాయపర్తి మండల తాజా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ రెడ్డి, చిన్నల లక్ష్మి నారాయణ, చెడుపాక కుమార్, మాజీ ఎంపీటీసీ నార్లపురం రాజు మండల పార్టీ నాయకులు చిన్నల శ్రీనివాస్, అశ్రఫ్ పాషా, ఉబ్బని సింహద్రి, ఐత రవి, ఉబ్బని మధు,తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు



**రాయపర్తి, జూన్ 03, ప్రజాజ్యోతి**
రైతుల భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం అమల్లోకి వచ్చిందని దీని నిమిత్తమే గ్రామాలలో భూభారతి చట్టం పై రెవెన్యూ సదస్సులు అవగాహన, వినతుల స్వీకరణ చేయడం జరుగుతున్న దని రాయపర్తి మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని తిరుమలాయ పెల్లి ,గన్నారం గ్రామాలలో భూభారతి చట్టంపై గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి వినతి పత్రాలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భూ సంబంధిత వివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దరమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈ గ్రామాల లోని రైతుల నుండి స్పందన లభించింది. రైతులు తమ భూ సంబంధిత వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,డిటి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యారాణి, సర్వేయర్, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం విదేశీ విద్య ఉపకార వేతనాలకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.విక్రమ్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 3 (ప్రజాజ్యోతి) :**
అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తం ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం క్రింద ఉపకార వేతనాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.విక్రమ్ కుమార్ తెలిపారు. పై చదువుల నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లేవారు దీనికి అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనాలు క్రింద ఆర్థిక సహాయం కొరకు 20 లక్షలు, విమాన ప్రయాణ చార్జీలు 60వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల వయస్సు 35 సంవత్సరంలకు మించరాదని తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షలలోపుఉండాలని, ఆధార్కార్డుతో పాటుకమ్యూనిటీ సర్టిఫికెట్సమర్పించాలన్నారు. దరఖాసుచేసుకొనుటకు%ఙఙ్.వశ్రీఖఅ-స్త్రుఖఋవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ%వెబ్సైటునుసందర్శించాలని, చివరి తేదీగా జూన్ 30 గా పేర్కొన్నారు. దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసుకుని రెండు సెట్స్ దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాల్సిందిగా తెలియజేశారు. ఇతర వివరములకు 9951933034, 9059679793 లకు సంప్రదించాలన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల్ టౌన్,జూన్ 3,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణ 19వ వార్డు కి చెందిన బొగ రాజేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి మంగళవారం రోజున వారి కుటుంబ సభ్యులకి జగిత్యాల ఎమ్మెల్యే నివాసంలో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.2 లక్షల 50 వేల ఎల్ఓసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి రాజేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్ పల్లి సుధాకర్,రంగు మహేష్,రామకృష్ణ రెడ్డి,కూతురు రాజేష్,క్యాదసు నవీన్,రాజీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు శాశ్వత పనులు చేపట్టాలి

- అన్నిశాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి
- సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- పంచాయతీ రాజ్,స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క






ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): వచ్చే సంవత్సరం (2026) లో జరగనున్న మేడారం మహా జాతను విజయ వంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ములుగు జిల్లా అధికారులను ఆదేశించారు.వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరపై, భారీవర్షాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరిష్,ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా,డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని,జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు.ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని,రానున్న రోజులలో మహా జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు.పూర్తి స్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని,గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూలైన్లు, వాటిపై షెడ్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు.రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,నీరు ప్రవహించే కాలువలలోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు.గత వర్షాకాలంలో జిల్లాయంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలుచర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు.జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారికి ఇరు వైపుల గల చెట్లను అటవీ శాఖ,ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని,అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని అన్నారు. జిల్లాలోని లోతట్టుగ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,ఆ పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరుఆహారం పంపిణీ పై దృష్టి సారించాలని తెలిపారు.గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు.మండలఅధికారులు సమన్వయంతో పని చేయాలని,ఏ మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు,వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని,లైవ్ జాకెట్స్,చిన్న పడవలు, తాళ్లు,కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని,3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.జిల్లా లోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు,తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు.పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్త చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ,పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీంగా పని చేయాలని,గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలి పోయే స్థితిలో ఉన్నఇండ్లను గుర్తించాలని,గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని,త్రాగునీటి నరఫరాకు ప్రణాళిక రూపొందించాలని,క్లోరినేషన్,బ్లీచింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి,జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని,ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని,ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.జూన్,జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీవర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని,బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని,ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు.భారీ వర్షాలను, మేడారం మహాజాతరను జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీందర్,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చిట్యాల ( ప్రజా జ్యోతి) జూన్ 3ఃమండల కేంద్రంలో ఎలాంటి అనుమతి



పత్రాలు లేని కాల్వపల్లి, అందుకు తండా, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన ఎనిమిది ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి తహసిల్దార్ ముందు హాజరు పర్చినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మైనర్ లు డ్రైవింగ్ చేస్తే ఓనర్ పై కేసు నమోదు చేస్తామని, వాహనాలకు నంబర్ ప్లేట్ల తోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని తెలిపారు.

## గురిమెళ్ళ,వెంకటాపురంలో భూ భారతి సదస్సులు

-తహశీల్దార్ నాగరాజు.

బయ్యారం,జూన్ 3. ప్రజా జ్యోతిఃమహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గురిమెళ్ళ,



వెంకటాపురం రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సు మంగళవారం మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులను అందజేసినట్లు తెలిపారు. గురిమళ్ల రెవెన్యూ గ్రామం నుండి 42 రైతులు సాదా బైనమా, వారసత్వము, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రం కల్పించాలని దరఖాస్తులను అందించారని తెలిపారు. వెంకటాపురం రెవెన్యూ గ్రామం నుండి 9 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో ఆర్.ఐ సందీప్,సిబ్బంది వెంకన్న, రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన సదస్సు

భీమదేవరపల్లి జూన్ 3 ప్రజా జ్యోతి.... సైబర్ నేరాలపై పోలీసుల



అవగాహన సదస్సును ధర్మారం గ్రామంలో మంగళవారంమండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామం గ్రామ పంచాయితి దగ్గర కొత్త చట్టాలు తెలియజేస్తూ, గ్రామాల్లోని యువకులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 871258447 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని సూచించారు.అలాగే సైబర్ సైబర్ నేరాల బారిన పడ వద్దని వారి పట్ల అప్రమతం గా ఉండాలని, ఎటువంటి తెలియని నెంబర్ నుండి కాల్ వచ్చిన దానికి రెస్పాండ్ కాకుండా తప్పనిసరిగా పోలీస్ వారికి డైల్ 100 ద్వారా లేదా 1930 కి కాల్ చేయాలని , అలాగే రోడ్డు ప్రమాదాలు, డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహనానికి సంబంధించిన పత్రాలు వెంటబెట్టుకునే ప్రయాణం చేయాలి , మైనర్స్ తో వెహికల్ నడపరాదు అలాగే సెల్ ఫోన్ కూడా మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, బాల్య వివాహాలు , సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు యొక్క ప్రాముఖ్యత, ఓల్డ్ ఏజ్ తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ,హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు , కానిస్టేబుల్ ఆఫీసర్స్ యాకుబ్ పాషా, వీరస్వామి కళాబృందం ఇంచార్జి మహిళా ఏ ఎస్ ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య, హెూంగార్డ్స్ శ్రీనివాస్, నారయణ,విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు 200 మంది పాల్గొన్నారు.